క్లుప్తంగా

డి.చెర్లోపల్లిలో 'హౌసింగ్ డే'



ఇళ్ల నిర్మాణాల వివరాలు తెలుసుకుంటున్న మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ

బత్తలపల్లి: నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ పేర్కొన్నారు. శనివారం మండలంలోని డి.చెర్లోపల్లి గ్రామంలో హౌసింగ్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. త్వరితగతిన ఇళ్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? బిల్లుల చెల్లింపులో ఆలస్యం జరుగుతోందా అంటూ ఆరా తీశారు. ఎలాంటి ఇబ్బందులు లేవని.. సకాలంలో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకుంటామని లబ్ధిదారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీదేవి, హౌసింగ్ ఏఈ రాజశేఖర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



వైఎస్సార్‌సీపీ కార్యకర్తను పరామర్శిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ముదిగుబ్బ: మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హత ఉన్న వారందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని అడవి బ్రాహ్మణపల్లి తండాలో స్థానిక నాయకులతో కలిసి గుడ్‌మార్నింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను అక్కడే వున్న అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇందుకూరి నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, కిరణ్ కుమార్‌రెడ్డి, సేవేనాయక్, సర్పంచ్ కుళ్లాయప్ప, ఎంపీటీసీ తిరుపాలమ్మ, శివ, బాలాజీ, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయక్, శీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై డ్రిప్ పరికరాలు



పోట్లమర్రి వద్ద డ్రిప్ పరికరాలను పరిశీలిస్తున్న ఏపీఎంఐపీ ఓఎస్‌డీ ప్రసాద్ తదితరులు

బత్తలపల్లి: ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న డ్రిప్ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎంఐపీ ఓఎస్‌డీ ప్రసాద్ రైతులకు సూచించారు. శనివారం మండలంలోని పోట్లమర్రి గ్రామంలో రైతు కొండారెడ్డి పొలంలో అమర్చిన డ్రిప్ పరికరాల ఏ విధంగా పని చేస్తున్నాయో పరిశీలించారు. ప్రభుత్వం రైతులను ప్రోత్సహించడంలో భాగంగా డ్రిప్ పరికరాలను సబ్సిడీపై అందిస్తున్నట్లు వివరించారు. పరికరాలను ఎలా వాడాలో ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. సూక్ష్మ పరికరాలను ఉపయోగించి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఐఎం శివశంకర్, వీఎస్‌ఏ ముత్యాలప్ప, జైన్ డీసీఓ మధు, రమణ, ఓబిలేసు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు త్వరగా ముగించాలి



డి.చెర్లోపల్లి వద్ద ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీదేవి

బత్తలపల్లి: ఎండలు పెరుగుతున్న దృష్ట్యా ఉపాధి పనులను త్వరగా ముగించుకుని ఇళ్లకు చేరుకోవాలని ఎంపీడీఓ శ్రీదేవి సూచించారు. శనివారం మండలంలోని డి.చెర్లోపల్లి వద్ద జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో ఫీడర్ ఛానల్, కాటిల్ పాండ్ పనులను ఉపాధిహామీ పథకం కింద చేపట్టారు. ఈ పనులకు దాదాపు 180 మంది కూలీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కూలీలతో ఆమె మాట్లాడుతూ.. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ఉదయం పనులకు ముందుగా వచ్చి పనులు ముగించుకుని ఇళ్లకు త్వరగా చేరుకోవాలని సూచించారు. కూలీలకు రూ.272 వేతనం చెల్లించడం జరుగుతోందన్నారు. వారం రోజులు పాటు సమయానుకూలంగా పనులు చేస్తే రూ.1,200 కూలి పడుతుందన్నారు. నీరు అధికంగా సేవించాలన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రవికుమార్, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు భేష్

- 'వలంటీర్లకు వందనం'లో ఎమ్మెల్యే సిద్దారెడ్డి



అవార్డులు పొందిన వలంటీర్లతో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి

ఎన్‌పీకుంట: వలంటీర్ల సేవలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎన్.పీ.కుంట–1 సచివాలయం ఆవరణలో శనివారం ఎంపీపీ ఈటె రాము అధ్యక్షతన 'వలంటీర్లకు వందనం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల ద్వారా పచ్చచొక్కాలకే సంక్షేమ పథకాలు అందేవన్నారు. అన్ని అర్హతలు ఉన్న లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేవి కాదని తెలిపారు. సంక్షేమ పథకాలు పొందాలంటే జన్మభూమి కమిటీలకు ముడుపులు చెల్లించాల్సిన పరిస్థితి అప్పట్లో ఉండేదని విమర్శించారు. 1వ తేదీన అందించే వృద్ధాప్య, వికలాంగ, వితంతు పింఛన్ల కోసం పచ్చచొక్కాల ఇళ్ల వద్ద దాదాపు వారం రోజుల పాటు పడిగాపులు పడాల్సిన పరిస్థితి టీడీపీ హయాంలో ఉండేదని గుర్తు చేశారు. అయితే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో పచ్చచొక్కాలు చేస్తున్న అరాచకాలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ సమస్యలు తలెత్తకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజు నుంచే దేశంలో ఎక్కడా లేని విధంగా వలంటీర్, సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. నాలుగు, ఐదు నెలల్లోనే ఈ వ్యవస్థలను బలోపేతం చేస్తూ 2.60 లక్షల మంది వలంటీర్లు, 1.40 లక్షల మంది సచివాలయ ఉద్యోగులను నియమించడం జరిగిందన్నారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో వలంటీర్లు ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ధైర్యంగా పనిచేసి కరోనా కట్టడిలో అడుగడుగునా ప్రభుత్వానికి అండగా నిలిచారని ప్రశంసించారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల ముగింటకు తీసుకెళుతున్న వలంటీర్లు నిజమైన సంక్షేమ సేవకులని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఒక వైపు సంక్షేమం, ఒక వైపు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటే చంద్రబాబు అండ్ కో కు కడుపులో మంట పుడుతోందని ఎద్దేవా చేశారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తోందనే అక్కసుతో దుష్టచతుష్టయంతో కలిసి వలంటీర్ వ్యవస్థపై వ్యతిరేకంగా తన పత్రికల్లో అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వలంటీర్ వ్యవస్థ లేకుండా చేయాలనే దుర్మార్గపు ఆలోచన చేస్తున్న వ్యక్తి చంద్రబాబు అని మండిపడ్డారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తప్పకుండా బుద్ధి చెప్తారని జోస్యం చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రతినిధులతో పాటు వలంటీర్లు భాగస్వాములు కావాలన్నారు. ఎల్లో మీడియా చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు. 135 మంది సేవామిత్ర, 5 మందికి సేవారత్న అవార్డులు ప్రదానం చేశారు. అనంతరం అవార్డు పొందిన వలంటీర్లను దుశ్శాలువాలతో సత్కరించారు. ప్రశంసా పత్రాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీడీఓ ఆదినారాయణ, స్థానిక సర్పంచ్ అంజినమ్మ, ఎంపీటీసీలు మగ్బూల్‌బీ, తిమ్మారెడ్డి, కొత్తరంగారెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు సుబహాన్, సర్పంచులు దిల్షాద్, పార్టీ సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవయ్య, డీలర్ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణరెడ్డి, యూత్ కన్వీనర్ వేణుగోపాల్ యాదవ్, వాటర్‌షెడ్ చైర్మెన్లు బయారెడ్డి, ఓబుళరెడ్డి, గ్రామ కన్వీనర్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, ఈఓఆర్డీ మనోహర్, పాల్గొన్నారు.

రామగిరి: మండలంలోని గంతిమర్రి, కుంటిమద్ది సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న వలంటీర్లకు శనివారం తహసీల్దార్ నారాయణ స్వామి, ఎంపీడీఓఆజాద్, ఎంపీపీ కర్రెన్న, పురస్కారాలు అందించారు. ప్రభుత్వం వలంటీర్లకు వందనం కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం ఆయా పంచాయతీల్లోని వలంటీర్లకు సచివాలయాల్లో పురస్కారాలు అందించి, సత్కరించారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజలకు చేరవేసే క్రమంలో వలంటీర్లు కీలకంగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచులు నరేంద్ర, చెన్నకేశవరెడ్డి, వీఆర్‌ఓలు ముత్యాలప్ప, రామాంజనేయులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ఓడీ చెరువు: మండలంలోని కొండకమర్ల గ్రామ సచివాలయం–2 పరిధిలోని పి.కొత్తపల్లిలో ఆదివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు ఎద్దుల రామసుబ్బారెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కొత్తగా నిర్మించిన రోడ్డును ప్రారంభిస్తారన్నారు.

విత్తన వేరుశనగను సద్వినియోగం చేసుకోండి



వేరుశనగ కాయల నాణ్యతను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పీవీ సిద్దారెడ్డి

ఎన్‌పీకుంట: ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ సాగు చేయడానికి ప్రభుత్వం అందించే రాయితీ విత్తన వేరుశనగను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి సూచించారు. స్థానిక రైతుభరోసా కేంద్రంలో రాయితీ విత్తన వేరుశనగ రిజిస్ట్రేషన్ ప్రక్రియను శనివారం ఎమ్మెల్యే పరిశీలించారు. మండలంలోని 10 ఆర్బీకేలకు 3,248 క్వింటాళ్ల విత్తన వేరుశనగ కాయలను మంజూరు చేయడం జరిగిందని వ్యవసాయ అధికారులు తెలిపారు. ఇప్పటి వరకూ 1,400 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటె రాము, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, తహసీల్దార్ రవి నాయక్, ఏఓ లోకేశ్వరరెడ్డి, ఏఈఓ శిరీష, నాయకులు తిరుమల నాయుడు, హరిప్రసాద్‌రెడ్డి, నారాయణస్వామి, ఈశ్వర్‌నాయక్, వెంకటనారాయణరెడ్డి, రామక్రిష్ణ, సామిరెడ్డి, ఆంజి, గంగిరెడ్డి, వీఏఏలు, వీహెచ్‌ఏలు పాల్గొన్నారు.

నల్లచెరువు: మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రాలకు చేరిన విత్తన వేరుశనగ కాయలను శనివారం మండల అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ముస్తఫా పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తన కాయలు అందజేయాలని అధికారులకు సూచించారు. ఎంఏఓ భారతి పాల్గొన్నారు.

గాండ్లపెంట: స్థానిక రైతు భరోసా కేంద్రానికి చేరుకున్న విత్తన వేరుశనగ కాయలను శనివారం మండల ప్రత్యేకాధికారి మోహన్‌రామ్, ఎంపీడీఓ అంజినప్ప, ఎంపీపీ జగన్‌మోహన్, ఏఓ లక్ష్మీప్రియ, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, ఏపీఎం సూర్యనారాయణ, హౌసింగ్ ఏఈ చంద్రారెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ బాబాఫక్రుద్దీన్, వెల్ఫేర్ అసిస్టెంట్ రియాజ్ పాల్గొన్నారు.

నేడు భవనాల ప్రారంభోత్సవం

ఎన్‌పీకుంట: మండల పరిధిలోని ధనియానిచెరువులో రూ.40.24 లక్షల ఎంజీఎన్ఆర్‌జీఈఎస్ నిధులతో నిర్మించిన సచివాలయం, ఆర్బీకే భవనాలను ఆదివారం ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తున్నట్లు ఎంపీపీ ఈటె రాము శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి హాజరవుతారన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

నల్లమాడ: జగనన్న ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జగనన్న పక్కా గృహాల నిర్మాణాలపై సంబంధిత అధికారులతో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ పంచాయతీల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలానికి దాదాపు ఐదు వేల జగనన్న పక్కా గృహాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా జియో ట్యాగింగ్ తదితర సమస్యలుంటే వెంటనే పూర్తి చేసి పూర్తి స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఈ నెలాఖరు లోపు లబ్ధిదారులకు రావాల్సిన సిమెంట్‌ను తప్పనిసరిగా పంపిణీ చేయాలన్నారు. జూన్ నెలాఖరు నాటికి బిల్లులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.

టీడీపీ మాటలు నమ్మొద్దు..

ఇళ్లు కట్టుకుంటే బిల్లులు రావని, నష్టపోతారని అక్కడక్కడా కొంతమంది టీడీపీ వారు దుష్ప్రచారం చేస్తున్నారు. దయచేసి వారి మాటలు నమ్మొద్దు. ఇల్లు కట్టుకున్న ప్రతి ఒక్కరికీ తప్పకుండా బిల్లులు మంజూరవుతాయని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి హౌసింగ్ లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు. నల్లమాడ మండలానికి 4,309 ఇళ్లు మంజూరు చేయగా 3,534 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టారన్నారు. ఇందులో 21 ఇళ్లు మూతపడగా, 173 మూతపడ్డాయని, 1,039 ఇళ్లు బేస్‌మెంట్ దశలో ఉన్నట్లు వివరించారు. 1,233 మంది లబ్ధిదారులకు ఇప్పటివరకు బిల్లుల రూపంలో రూ.9,88,43,419, 26 వేల బ్యాగులు సిమెంట్ పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఒక్కో గ్రామానికి ఒకే విడతలో వందల సంఖ్యలో ప్రభుత్వ పక్కాగృహాలు మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఇది జగనన్న ప్రభుత్వం, ఆయన మాట మీద నిలబడే వ్యక్తి అన్నారు. ఇప్పటి వరకూ నిర్మాణం జరిగిన వాటికి జూన్ నెలాఖరుకు బిల్లులు రాకపోతే నా సొంత డబ్బులు ఇస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. బ్యాంక్ ఖాతాకు ఆధార్ లింక్ కానివారు వెంటనే లింక్ చేయించుకోవాలని సూచించారు. హౌసింగ్ సమస్యలకు సంబంధించి లబ్ధిదారులు లిఖితపూర్వకంగా అందజేసిన వినతిపత్రాలను స్వీకరించారు. వెంటనే ఆయా సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సునీతాబాయి, తహసీల్దార్ దేవేంద్రనాయక్, ఎంపీడీఓ రామచంద్రారెడ్డి, హౌసింగ్ ఏఈ వరుణ్, పార్టీ పరిశీలకులు కేశప్ప, నాగమల్లేశ్వర రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కుళ్లాయినాయక్ పాల్గొన్నారు.

భక్తులతో 'ఖాద్రీ' కిటకిట

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. కదిరి పరిసరాల ప్రాంతాల నుంచి కాకుండా కర్ణాటక, కడప, చిత్తూరు, అనంతపురం జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఖాద్రీశుడిని దర్శించుకున్నారు. అనంతరం అన్నాదాన కార్యక్రమం నిర్వహించారు.

24న బహిరంగ వేలం

కదిరి టౌన్: ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన లావు బియ్యం, ఖాళీ డబ్బాలకు ఈనెల 24వ తేదీ ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, ఈఓ గురుప్రసాద్ శనివారం తెలిపారు. వేలంలో పాల్గొనే వారు లావు బియ్యం కోసం రూ.50 వేలు, డబ్బాలకు రూ.5 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు.

ఆర్థికసాయం అందజేత

నల్లచెరువు: మండల పరిధిలోని పంతుల చెరువు గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ అంజనప్ప ఈనెల 8వ తేదీన ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్‌తో మృతి చెందిన విషయం తెలిసిందే. శనివారం ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది కలసి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తమవంతు సాయంగా రూ.25,500 ఆర్థికసాయాన్ని మృతుడి భార్యకు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఓ మంజుల, ఈసీ బాలు నాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మైనార్టీల పక్షపాతి ఎమ్మెల్యే సిద్దారెడ్డి



మాట్లాడుతున్న ముస్లిం, మైనార్టీ నాయకులు

కదిరి: 'పట్టణంలో కొందరు జేఏసీ ముసుగులో టీడీపీ నాయకుడు కందికుంట వెంకట ప్రసాద్‌కు ఊడిగం చేస్తూ వక్ఫ్ బోర్డు ఆస్తులపై కన్నేశారు. ఇంకోవైపు ముస్లింల మధ్య గొడవలు సృష్టించి లబ్ధి పొందాలని చూస్తున్నారు. అలాంటి వారితో ముస్లింలు అప్రమత్తంగా ఉండాలి. ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి ముందు నుంచి ముస్లింల పక్షాన నిలబడుతూ వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడుతున్నారు' అని ముస్లిం మైనార్టీలు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి క్యాంపు కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. 2016లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే కుటాగుళ్ల వద్ద ఫోర్ లైన్ ఫ్లై ఓవర్ నిర్మాణానికి అనుమతులు వచ్చాయన్నారు. అప్పటి అలైన్‌మెంట్ ప్రకారం అక్కడున్న దర్గాతో పాటు ఖబరస్తాన్ భూములకు తీవ్ర నష్టం వాటిల్లేదని గుర్తు చేశారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి దాన్ని గుర్తించి ముస్లింల ఆస్తులకు ఏమాత్రం నష్టం జరగకుండా దాన్ని కేవలం రెండు వరసల ఆర్‌ఓబీని నిర్మించాలని రైల్వేశాఖకు లేఖ పంపినట్లు వెల్లడించారు. ఆ లేఖ ప్రతులను మీడియాకు అందజేశారు. కానీ కొందరు జేఏసీ పేరుతో టీడీపీకి ఒత్తాసు పలుకుతూ ముస్లింలకు మంచి చేస్తున్న ఎమ్మెల్యేపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు.

వక్ఫ్ ఆస్తులపై కన్నేశారు

కుటాగుళ్ల దర్గాలో ఉన్న ముతవల్లితో పాటు జేఏసీ ముసుగులో ఉన్న కొందరు కందికుంట అనుచరులు వక్ఫ్‌బోర్డు ఆస్తులపై కన్నేశారని ముస్లిం మైనార్టీలు ఆరోపించారు. కుటాగుళ్ల రైల్వే గేట్ వద్ద ఉన్న వక్ఫ్‌బోర్డు స్థలాన్ని కబ్జాచేసి అమ్ముకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారని, అక్కడ షెడ్లు వేయిస్తామని చెప్పి రూ.లక్ష చొప్పున పేదల నుంచి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. కుటాగుళ్ల దర్గాకు ఒక కమిటీ ఉందని, అక్కడ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగాలన్నా ఆ కమిటీ చూసుకుంటుందన్నారు. దర్గా పరిసరాల్లో ఉన్న ప్రజలు మంచినీటి కోసం ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం గుర్తించి నీటి సమస్యను తీర్చిందని పేర్కొన్నారు. దానిని కూడా అడ్డుకుని స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురి చేయాలని.. అక్కడున్న ముతవల్లి కోర్టును ఆశ్రయించారని మండిపడ్డారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించే విషయంలో ముస్లిం మతపెద్దలు కలసి ఒక నిర్ణయం తీసుకుంటే తప్పేంలేదని, వారికి ఎమ్మెల్యే సహకారం కూడా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు సాదిక్‌బాషా, కౌన్సిలర్లు షబ్బీర్, మహమ్మద్, వలీ, ముస్లింలు మహబూబ్ బాషా, వలీ పాల్గొన్నారు.

సకాలంలో బిల్లుల చెల్లింపు

ఓడీ చెరువు: మండలంలో చేపట్టిన గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ ఆఫీసర్, మండల ప్రత్యేకాధికారి రమేష్ అన్నారు. శనివారం మండలంలోని కొండకమర్ల పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో జరుగుతున్న గృహ నిర్మాణ పనులను హౌసింగ్ ఏఈ హరిప్రసాద్‌రెడ్డితో కలసి పరిశీలించారు. నిర్మాణ పనులు ఎంత త్వరగా పూర్తి చేసుకుంటే.. అంత త్వరగా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. నిర్మాణ పనుల స్థాయిని బట్టి ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా బిల్లులు చెల్లిస్తున్నట్లు హౌసింగ్ ఏఈ తెలిపారు. మండలానికి స్టేజ్–2 కింద 3,566 గృహాలు మంజూరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు ఎద్దుల రామసుబ్బారెడ్డి, రమణ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం

కనగానపల్లి: మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు రాష్ట్ర దృశ్య కళల అకాడమీ డైరెక్టర్ దాసరి ప్రభాకర్ శనివారం రూ.10వేలు విరాళంగా అందించారు.

25న రాతి దూలం లాగుడు పోటీలు

చెన్నేకొత్తపల్లి: ఈ నెల 25న న్యామద్దల గ్రామంలో రాష్ట్ర స్థాయి రాతి దూలం లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన రైతులు 9493134951 నంబర్‌లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

కురుబ సంఘం నాయకుల సంబరాలు



కేక్ కట్ చేస్తున్న కురుబ సంఘం నాయకులు

ధర్మవరం: కురుబ సామాజిక వర్గానికి చెందిన సిద్దరామయ్య రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పట్టణంలోని ఎరగుంట సర్కిల్ వద్దనున్న కళ్యాణ మండపంలో శనివారం సాయంత్రం కురుబ సంఘం నాయకులు సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు కోటి వెంకటేష్, చెలిమి పెద్దన్న, ముసుగు మధు, దేవర సూరి, గురుమూర్తి, బండి ఉజ్జినప్ప, కోటి సూరి బాబు, పిక్కిలి మహేష్, మల్లన్న, పసులూరి నారాయణస్వామి, బుట్ట రాజు పాల్గొన్నారు.

మహాసమాధిని దర్శించుకున్న దర్శకుడు అనూమాలిక్



ప్రశాంతి నిలయం: సత్య సాయి మహాసమాధిని బాలీవుడ్ సంగీత దర్శకుడు అనూమాలిక్ దర్శించుకున్నారు. శనివారం రోడ్డు మార్గంలో పుట్టపర్తి చేసుకున్న ఆయనకు పలువురు స్వాగతం పలికారు. అనంతరం సాయికుల్వంత్ సభా మందిరంలోని సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

సొంతింటి కల సాకారం చేయడమే లక్ష్యం



భూమి పూజ చేస్తున్న నాయకులు

చెన్నేకొత్తపల్లి: పేదలందరికీ సొంతింటి కల సాకారం చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని ఎంపీపీ అంజలి, జెడ్పీటీసీ గోవింద రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని వెల్దుర్తి గ్రామంలో జగనన్న లేఅవుట్‌లో నాయకులతో కలిసి గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పేదలందరికీ ఇంటి నిర్మాణం చేపట్టిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుబ్బలక్ష్మి, ఎంపీడీఓ అశోక్ నాయక్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామకృష్ణా రెడ్డి, వైస్ ఎంపీపీ ప్యాదింటి నరసింహారెడ్డి, సర్పంచ్‌లు, రామాంజనేయులు, గాలి శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ ఏఈ హరికుమార్ నాయకులు ఎస్‌టీడీ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఆదర్శవంతంగా జగనన్న కాలనీలు



ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న హౌసింగ్ డీఈ శంకర్‌లాల్, నాయకులు

కనగానపల్లి: జగనన్న కాలనీలను ఆదర్శవంతగా తీర్చుదిద్దుతున్నామని హౌసింగ్ డీఈ శంకర్‌లాల్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జగనన్న కాలనీని స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ఆయన పరిశీలించారు. కాలనీలోని ఇళ్ల నిర్మాణాల నాణ్యతను ఆయన పరిశీలించారు. రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సహకారంతో మండలంలోని పలు గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయన్నారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుకలు, ఇసుక, సిమెంట్, ఇతర నిర్మాణ సామగ్రితో పాటు బేల్దార్లను కూడా సమకూర్చుకొని పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తున్నట్లు తెలిపారు. కనగానపల్లి జగనన్న కాలనీలో ప్రస్తుతం 40కి పైగా గృహాల నిర్మాణాలు పూర్తవుతున్నాయన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ చిరంజీవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, డైరెక్టర్ ప్రభాకర్, యూత్ కన్వీనర్ అంకె అశోక్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, నాయకులు రమేష్, లింగమయ్య పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

ఓడీ చెరువు: ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఆటోలో ప్రయాణిస్తున్న ఇద్దరు ప్రయాణికులు గాయాలపాలైన ఘటన మండల కేంద్రంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. స్థానిక వైఎస్సార్ సర్కిల్ వద్ద ఇనగలూరు గొల్లపల్లికి చెందిన ఆంజినేయులు నాయక్ ఆటో అదుపుతప్పి పక్కనే వున్న దుఖాణంలోకి దూసుకెళ్లింది. ఆటోలో ప్రయాణిస్తున్న శివప్పనాయక్ అనే వ్యక్తితో పాటు మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. వీరికి స్థానిక ప్రభుత్వాస్పత్రిలో చికిత్స చేయించి పంపించారు.

సేవాభావం చాటుకున్న పోలీసులు

బత్తలపల్లి: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏపీఆర్‌జేసీ, ఇతర పరీక్షలను శనివారం నిర్వహించడంతో పలు ప్రాంతాలకు చెందిన విద్యార్థులు స్వస్థలాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న ఏఎస్ఐ సోమశేఖర్ మూర్తి, సిబ్బంది రామలింగం, నారాయణస్వామి వెంటనే స్పందించారు. ఐచర్ వాహనాలను ఆపి విద్యార్థులు స్వస్థలాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.